7102485/2023/PAROLES-HRC-HOM01

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్త

ఖైదీలు – కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా – కంపరాజు రాజేష్ కుమార్ S/o రామకృష్ణ, ఖైదీ నెంబర్.6472 – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.120

తేది: 03.02.2023

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.1186, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:15.12.2022.
2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.40, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:09.01.2023.
3. కంపరాజు రాజేష్ కుమార్ S/o రామకృష్ణ, ఖైదీ నెంబర్.6472, కేంద్రకారాగారం, నెల్లూరు వారి యొక్క దరఖాస్తును, శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి, యం.ఎల్.ఎ, 134-ఆళ్లగడ్డ నియోజకవర్గం, వారి ద్వార, తేదీ:19.01.2023.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా జైలులో వుంచిన **కంపరాజు రాజేష్ కుమార్ S/o రామకృష్ణ, ఖైదీ నెంబర్.6472**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.40, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది: 09.01.2023** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి **07.02.2023 నుండి 21.02.2023** అనగా **(15)** రోజులు వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు. ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నిపేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, నంద్యాల జిల్లా** వారిని ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, నంద్యాల జిల్లా.

అదనపు జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం,సంస్కరణలు, సర్వీసులు

మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, నంద్యాల జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, సి.ఎన్.ఆర్ పారడైస్, ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్,

తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి,గుంటూరు జిల్లా-522503,ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : కంపరాజు రాజేష్ కుమార్ S/o రామకృష్ణ, ఖైదీ నెంబర్.6472,

మహాదేవపురం - గ్రామం, సిర్వేల్ - మండలం, నంద్యాల జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి